మోదీ హఠావో - దేశ్ బచావో

ఫిబ్రవరి 15న తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో సదస్సు

విశాలాంధ్ర- రాజమహేంద్రవరం : భారత రాజ్యాంగం మౌలిక సూత్రాలైన ప్రజాస్వామ్యం, ఫెడర్లిజం, లౌకికతత్వం, ప్రాథమిక హక్కులు, ఆదేశిక సూత్రాలను బిజెపి మంటగల్పింది అని భారత రాజ్యాంగ హక్కుల పరిరక్షణ వేదిక సభ్యులు విమర్శించారు. సోమవారం స్థానిక స్టేడియం వద్ద గల సీపీఐ కార్యాలయంలో భారత రాజ్యాంగ హక్కుల పరిరక్షణ వేదిక సభ్యుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి సిపిఎం తూర్పుగోదావరి జిల్లా కార్యదర్శి టి.అరుణ్, సీపీఐ జిల్లా కార్యదర్శి టి.మధు, కాంగ్రెస్ పార్టీ రాజమహేంద్రవరం నగర అధ్యక్షులు బాలేపల్లి.మురళి హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ సంపదను లూటీ చేసి అదానీ, అంబానీలకు కట్టబెట్టి, ఆంధ్ర రాష్ట్రానికి తీవ్రమైన ద్రోహం చేసిన మోదీ, బిజెపి ప్రభుత్వాన్ని, దాని మద్దతు దారులను ఓడించాలని భారత రాజ్యాంగ హక్కుల పరిరక్షణ వేదిక పిలుపునిస్తుందని అన్నారు. మోదీ హఠావో - దేశ్ బచావో అనే నినాదంతో ఫిబ్రవరి 15న సదస్సు నిర్వహిస్తున్నామని తెలిపారు. త్యాగాలకు మారు పేరైన తెలుగు ప్రజలు మేల్కొని ఈ పోరులో చేయి, చేయి కలిపి ముందుకు నడవాలని విజ్ఞప్తి చేసారు. కుల, మత, ప్రాంతీయ భేదాలు లేకుండా యావత్ భారత ప్రజానీకం అన్న దమ్ముల వలే కలిసి, మెలిసి ప్రాణ త్యాగంతో సాధించుకున్నస్వాతంత్ర్యాన్ని హరించి భారత రాజ్యాంగాన్నే మంట కలపాలని చూస్తుందని అన్నారు. కోటాను కోట్ల ప్రజానీకం కష్ట ఫలితంగా కూడబెట్టుకున్న దేశ సంపదను కొద్దిమంది సంపన్నులకు దోచిపెడుతుందని పేర్కొన్నారు. ఇప్పటికైనా రాష్ట్రానికి ద్రోహం చేసిన బిజెపిని ఓడించాలనే లక్ష్యంతో బయలుదేరిన ఈ పోరాటంలో రాష్ట్రంలో అధికార, ప్రధాన ప్రతిపక్ష పార్టీలు కలిసి రావాలని భారత రాజ్యాంగ హక్కుల పరిరక్షణ వేదిక విజ్ఞప్తి చేస్తున్నదని అన్నారు. ఈ సమావేశంలో సిపిఎం రాజమహేంద్రవరం నగర కార్యదర్శి బి.పవన్, సీపీఐ నగర కార్యదర్శి వి.కొండలరావు, సిపిఎం సీనియర్ నాయకులు ఎస్ ఎస్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

స్వయం ఉపాధికి మెప్మా తోడ్పాటు

విశాలాంధ్ర - కాకినాడ : స్వయం ఉపాధి పథకాలు ద్వారా ఆర్థికాభివృద్ధి సాధించేలా డ్వాక్రా సంఘాలకు మెప్మా అందిస్తోన్న సహకారం అభినందనీయమని కాకినాడ సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి పేర్కొన్నారు. స్థానిక సూర్యనారాయణపురంలో మెప్మా తోడ్పాటుతో ఆదర్శ టౌన్‌లెవెల్‌ఫెడరేషన్ సభ్యురాలు వరలక్ష్మి ఏర్పాటు చేసి ఆర్టిఫిషియల్ జ్యూయలరీ కేంద్రాన్ని ఎమ్మెల్యే ద్వారంపూడి మంగళవారం ప్రారంభించారు. రూ.90వేల వ్యయంతో ఏర్పాటు చేసిన ఈ కేంద్రానికి మెప్మా ఆర్థిక తోడ్పాటును అందించింది. సులభవాయిదాలతో తక్కువ వడ్డీతో తిరిగి చెల్లించుకునే విధానంపై ఈ రుణం మంజూరైంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ద్వారంపూడి మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు కుటుంబపోషణలో భాగస్వామ్యులు అయ్యేందుకు ఇటువంటి పథకాలు ఎంతగానో తోడ్పడతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, కౌడ ఛైర్‌పర్సన్ రాగిరెడ్డి చంద్రకళాదీప్తి, వైఎస్‌ఆర్‌సీపీ నగరాధ్యక్షురాలు సుంకర శివప్రసన్న, ఏఎంసీ ఛైర్‌పర్సన్ పసుపులేటి వెంకటలక్ష్మి, టీపీఆర్వో మానే కృష్ణమోహన్, మెప్మా సిటీ మిషన్ మేనేజర్ దేగల వెంకటరాజు తదితరులు పాల్గొన్నారు.

పాలు, పండ్లు పంపిణీ

విశాలాంధ్ర-గోకవరం: స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం పాలు,పళ్ళు,రొట్టెలు పంపిణీ చేసినట్లు విశ్వ హిందూ ధర్మ పరిరక్షణ రామసేన వ్యవస్థాపక అధ్యక్షులు కంబాల శ్రీనివాస రావు తెలిపారు. ముందుగా హాస్పటల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ కర్రీ సూరారెడ్డి,హాస్పటల్ సూపరింటెండెంట్ డాక్టర్ వనజ కుమారి గర్భిణీలకు, పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విశ్వ హిందూ ధర్మ పరిరక్షణ రామసేన వ్యవస్థాపక అధ్యక్షులు కంబాల శ్రీనివాస రావు మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారిపట్ల సేవాగుణం కలిగి ఉండాలని ప్రతి మంగళవారం రోజున పాలు,పళ్ళు,రొట్టెలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. గ్రామంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వ హిందూ ధర్మ పరిరక్షణ రామసేన సభ్యులు మామిడి అయ్యప్ప,తామర్ల రాంబాబు,ఇనుకోటి బాపన్న దొర, వరసాల ప్రసాద్,వల్లూరి జగన్నాథ రావు శర్మ, తదితరులు పాల్గొన్నారు.

కుమ్మరి శాలివాహన సంఘం కార్యవర్గం ఎన్నిక

విశాలాంధ్ర - కపిలేశ్వరపురం : అంబేద్కర్ కోనసీమ జిల్లా కపిలేశ్వరపురం మండలం కుమ్మరి శాలివాహన సంక్షేమ సంఘం మండల కార్యవర్గ ఎన్నిక టేకి గ్రామంలో జరిగింది. సంఘం గౌరవ అధ్యక్షుడిగా పేరూరి వెంకటేశ్వరరావు, అధ్యక్షుడిగా అంబటి నగేష్, ఉపాధ్యక్షుడు మాచవరపు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పాలకొల్లు వెంకటేశ్వరరావు, బురద కని వెంకటేశ్వరరావు, కోటిపల్లి వీరబాబు, పసలపూడి సర్వేశ్వరరావు, పేరూరి సత్యనారాయణ, పాండురేకల రాంబాబు, వానపల్లి వీర వెంకట సత్యనారాయణ, అంబటి వీర వెంకట సత్యనారాయణ, కార్యవర్గ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లా శాలివాహన సంక్షేమ సంఘం అధ్యక్షుడు మాట్లాడుతూ కుమ్మర్లంతా ఏకథాటిగా సంఘానికి కృషి చేయాలని, ఎవరికి ఏ ఆపద వచ్చినా సంఘం ముందుండాలని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా కుమ్మరి శాలివాహన సంక్షేమ సంఘం అధ్యక్షుడు మానేపల్లి వీరబ్రహ్మం, దాలిపర్తి భీమేశ్వరరావు, అంబటి సుబ్రహ్మణ్యం, సఖినేటిపల్లి పెద్దిరాజు తదితరులు పాల్గొన్నారు.

రావులపాలెం రూపురేఖలు మార్చిన ఎమ్మెల్యే చిర్ల

విశాలాంధ్ర - రావులపాలెం : గతంలో చిర్ల జగ్గిరెడ్డి మొదటిసారి శాసనసభ్యునిగా పనిచేసినప్పుడే రావులపాలెం గ్రామ రూపురేఖలు సమూలంగా మార్చేందుకు బలమైన అడుగులు వేశారని, రావులపాలెంలో పార్కును నిర్మించినా, సీసీ రోడ్లు నిర్మించినా, చిర్ల సోమసుందర రెడ్డి నగర్‌లో పేదలకు ఇండ్ల స్థలాలు ఇచ్చి సుమారు 1500 కుటుంబాలకు ఒక స్థిరాస్తి అందించిన ఘనత చిర్ల జగ్గిరెడ్డిదే. అదే అభివృద్ధి పరంపర కొనసాగిస్తూ రావులపాలెంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి మంగళవారం స్థానిక ప్రజా ప్రతినిధులు, వైయస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి ప్రారంభించారు. గ్రామ సచివాలయము-1 బిల్డింగ్ ప్రారంభోత్సవం, గ్రామ సచివాలయం-1, రైతు భరోసా కేంద్రం బిల్డింగ్ ప్రారంభోత్సవం, గ్రామ సచివాలయం-3, రైతు భరోసా కేంద్రం బిల్డింగ్ ప్రారంభోత్సవం, గ్రామ సచివాలయం-5 బిల్డింగ్ ప్రారంభోత్సవం గ్రామ సచివాలయం-5, రైతు భరోసా కేంద్రం బిల్డింగ్ ప్రారంభోత్సవం. శ్రీ పోతంశెట్టి రామిరెడ్డి పార్కు నందు అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి ఊబలంక రోడ్డు ఆర్ & బి రోడ్డు నుండి సాయిబాబా గుడి జంక్షన్ వరకు నిర్మాణం చేసిన సిసి రోడ్డు మరియు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ప్రారంభించారు. కాలువ అవతల వాటర్ ట్యాంకు వద్ద నిర్మాణం చేసిన వాచ్మెన్ బిల్డింగ్ మరియు వాటర్ ట్యాంకు మెట్లు ప్రారంభించారు. అనంతరం జగనన్న ప్రభుత్వం గ్రామీణ ప్రగతికి ఇస్తున్న ప్రాధాన్యత గురించి వివరించారు.

ఘనంగా గాంధీజీ వర్ధంతి

విశాలాంధ్ర - ఆలమూరు : ఆలమూరు మండలంలోని జొన్నాడ గ్రామంలో సర్పంచ్ కట్టా శ్రీనివాస్, అలాగే గుమ్మిలేరు గ్రామంలో సర్పంచ్ గుణ్ణం రాంబాబు అధ్యక్షతన మహాత్మా గాంధీజీ వర్ధంతి వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ముందుగా ఉపసర్పంచ్ నాంద్ర నాగమోహన్ రెడ్డి గాంధీజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర సముపార్జనలో గాంధీజీ పాత్ర ఎనలేనిదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి చిక్కాల వీరమాత, సచివాలయం సిబ్బంది, ఏఎస్ఎం, ఆశవర్కర్లు, వాలంటీర్లు పాల్గొన్నారు.

యానిమేటర్లకు ఉద్యోగ భద్రత కల్పించకుంటే సమ్మె

విశాలాంధ్ర- రాజమండ్రి: రాష్ట్ర వ్యాప్తంగా వివోఏ మూడు సంవత్సరాల కాల పరిమితి 64 జీవోలు సర్క్యులర్ రద్దు చేయాలని ఉద్యోగ భద్రత కల్పించాలని లేకుంటే తప్పని పరిస్థితిలో సమ్మెలోకి వెళ్తామని ఆంధ్రప్రదేశ్ ఆర్పీలు యానిమేటర్ సంఘం ఉమ్మడి జిల్లా గౌరవ అధ్యక్షులు ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు తాటిపాక మధు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక గ్రౌండ్లో జిల్లా విస్తృతస్థాయి సమావేశం యూనియన్ అధ్యక్షురాలు ఎం. శ్రీదేవి అధ్యక్షతన జరిగింది. ముందుగా ప్రభుత్వం చేపడుతున్న విధానాలను యూనియన్ ప్రధాన కార్యదర్శి వరలక్ష్మి ప్రవేశపెట్టారు భవిష్యత్తు కర్తవ్యాలను యూనియన్ కోశాధికారి కనక ఆమోదించారు.

ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న తాటిపాక మధు, ఎం. శ్రీదేవి మాట్లాడుతూ ఎలాంటి వేతనాలు లేకుండా ఏళ్ల తరబడి సంఘాల ఏర్పాటుకు అభివృద్ధికి రాత్రి పగలు శ్రమ చేసిన మూడు సంవత్సరాల కాల పరిమితి విధించి తొలగించాలని నిర్ణయించడం అన్యాయం అన్నారు. గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ పేదరికం నిర్మూలించాలి కానీ యానిమేటర్ లను నిర్మూలించాలనుకోవడం అన్యాయం అన్నారు. వివోఏ ల మెర్జ్ చేయడం వలన వేలాది మంది వివోఏలకు ఉపాధి పోతుందని ఉపాధికి నష్టం లేకుండా ఎక్కువ సంఘాలు ఉన్న తక్కువ సంఘాల ఉన్న సర్దుబాటు చేయాలని ఎటువంటి రాజకీయ జోక్యం ఉండకూడదని వారు కోరారు. ఈ సమావేశంలో యూనియన్ జిల్లా నాయకురాలు లలిత, ఈశ్వరి, లక్ష్మి ఉమ్మడి జిల్లా నుండి వివిధ మండలాలు నుండి తదితరులు ప్రసంగించారు.

బహిర్భూమికి పట్టాలా?

- రెండు వర్గాల మధ్య ఘర్షణ

- భారీగా చేరుకున్న పోలీసులు

విశాలాంధ్ర - జగ్గంపేట : అది మేజర్ పంచాయతీగా పిలవబడే కాట్రావులపల్లి. అక్కడ గత ప్రజా ప్రతినిధుల అధికారం, అధికారుల చేతివాటం కాస్తా ఇప్పుడు ఘర్షణ వాతావరణానికి దారి తీశాయి. వివరాలలోకి వెళితే గతంలో మహిళల కోసం గ్రామాల్లో బహిరంగ బహిర్భూములు ఉండేవి. అదే తరహాలో జగ్గంపేట మండలం కాట్రావులపల్లి బంగళాతోటలో బహిరంగ బహిర్భూమి ఉండేది. కేంద్ర ప్రభుత్వ ఆదేశాలతో బహిర్భూమిలను 2008 సంవత్సరంలో తొలగించారు. ఆలా తొలగించిన స్థలంలో కొందరు ఇటీవల ప్రహరీ గోడను నిర్మించారు. స్థలాన్ని ఆక్రమిస్తున్నారని ఆ కాలనీ వాసులు గుర్తించి, సోమవారం ఆ స్థలంలో దేవుని విగ్రహాలు పెట్టి భజనలు ప్రారంభించారు. దీంతో ఆ స్థలంలో ప్రహరీ గోడ నిర్మించిన వారికి, స్థానికులకు మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. రెండు వర్గాల మధ్య వాగ్వివాదం జరగడంతో సోమవారం రాత్రి పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. ఆ ప్రదేశంలో భారీగా పోలీసులు మోహరించారు. తమకు 8 మందికి 2008 సంవత్సరంలో పట్టాలు ఇచ్చారని ఆ స్థలంలో మేము ఇప్పుడు ప్రహరీ గోడ నిర్మించుకున్నామని పటాదారులు పోలీసులకు తెలిపారు. బహిరంగ బహిర్భూమిగా ఉండే స్థలానికి ఎలా పట్టాలు ఇస్తారని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఈ విషయం పై పంచాయతీ కార్యదర్శి గణేష్ బాబును వివరణ కోరగా ఆ స్థలానికి రెవిన్యూ అధికారులు పట్టాలు ఇచ్చారో లేదా అనేది తులాల్సి ఉందన్నారు. స్థలం వివాదం విషయం పై ఎటువంటి ఎఫిర్యాదులు అందలేదని, ఎవరిపైన కేసులు పెట్టలేదని ఎస్ఐ నాగార్జున రాజు తెలిపారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

విశాలాంధ్ర - కాకినాడ : రంగరాయ మెడికల్ కాలేజ్(ఆర్ఎంసి) వైద్య ఉద్యోగుల సమస్యలపై సర్వ సభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రంగరాయ మెడికల్ కాలేజ్(ఆర్ఎంసి) కాకినాడ బ్రాంచి నూతన కార్యవర్గంను రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రటరీ బుడ్డిగ స్వామిబాబు ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎపిఎంఇయు జిజిహెచ్ కాకినాడ బ్రాంచి అధ్యక్షులు కట్టిమోదు మోహనరావు అధ్యక్షత వహించారు. గౌరవ అధ్యక్షులు తోకల ప్రసాద్, జిల్లా ఎఐటియుసి ప్రధాన కార్యదర్శి కాకినాడ జిల్లా, గౌరవ సలహాదారులు కొండేటి వెంకన్నబాబు, అధ్యక్షులు యు ఉడుము శ్రీహరి ల్యాబ్ టెక్నీషియన్, కార్యదర్శి అడపా వివిఎస్ ఈశ్వరి, నాన్‌మెడికల్ డిమానిస్ట్రేషన్, కోశాధికారి సేనాపతి జగన్ మోహనరావు ల్యాబ్ అటెండెంట్, ఉపాధ్యక్షులు కెవివిఎస్ ప్రసాద్(ఎల్‌టి), ఎ మురళీకృష్ణ(ఎల్‌టి), ఎంఎస్ఎన్ మూర్తి(...), కె శ్రీనివాస్‌రెడ్డి(ఆర్ఎ), సహాయ కార్యదర్శులు ఎన్‌వివిఎస్ఎన్ రాజు(ఎల్‌ఎం), పి సురేష్‌బాబు (డ్రైవర్), జె రోజామణి(రికార్డు అసిస్టెంట్), ఎస్ ఆశీర్వాదమ్మ(అటెండర్), కమిటీ మెంబర్స్ సాల్‌మన్ రాజు(డబ్ల్యుఎ), జె తులసిరాణి(ఎన్ఎండి), పి ఉదయ శ్రీనివాస్(ఎల్‌టి), డి శ్రీనివాసరావు(ఎల్‌టి), జెఎస్‌కె మణి(ఎల్), డి దుర్గాప్రసాద్(ఆర్ఎ), టి ఈశ్వరిభవాని(ఆర్ఎ), ఎస్ సత్యనారాయణ (ఒఐఎస్), పరుశురాం(ఆర్ఎ), పి లక్ష్మి(ఒ/ఎస్), ఎం ఉమాశంకర్(డ్రైవర్) లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

లెప్రసీ వ్యాధిపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర - ఉప్పలగుప్తం : గాంధీ వర్ధంతి సందర్భంగా ఉప్పలగుప్తం మండలం యస్ యానాం సచివాలయంలో ప్రతి సంవత్సరం జనవరి 30 నుంచి ఫిబ్రవరి 13 వరకు లెప్రసి వ్యాధి పై అవగాహన కల్పించ నున్నారు. ఎవరైనా లెప్రసీ అనుమానితులు ఉంటే డాక్టర్లుకు తెలియచేయాలని సర్పంచ్ జోగి రాజేశ్వరి రాజా, ఎంపీటీసీ పెట్టా వెంకట్రావు, తమ సందేసాలను ఇచ్చి వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు అవగాహన కల్పించారు. కలెక్టర్ సందేశాన్ని ఆరోగ్య విస్తరణ అధికారి విప్పర్తి వర ప్రసాద రావు చదివి వినిపించి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ లోవసుధ, డాక్టర్ డీల్లీ ప్రసాద్, ఉప్పలగుప్తం పిహెచ్‌సి, భీమనపల్లి పీహెచ్సీ నుంచి కూడా ఈ అవగాహన సదస్సును డాక్టర్ యల్ నాగరాజు, సిబ్బంది జయశ్రీ, ప్రభావతి, కుమారి, శిరోమణి, నాగమణి, పంచాయతీ సెక్రెటరీ టి రాంబాబు, సూపర్వైజర్ ఐ. చిట్టిబాబు, ఏయన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

పంగిడిలో మహాత్మా గాంధీ వర్ధంతి

విశాలాంధ్ర - కొవ్వూరు రూరల్ : మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా పంగిడి గ్రామపంచాయతీ కార్యాలయంలో మహాత్మా గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి, గ్రామ సభ నిర్వహించారు. కుష్టు వ్యాధి నిర్మూలన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపి యువజన విభాగం అధ్యక్షులు చౌటుపల్లి వీరన్న, గ్రామ సర్పంచ్ గోసాల నాగార్జున, పంచాయతీ సెక్రెటరీ డి ముత్యం, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

చాగల్లు విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర - చాగల్లు : స్థానిక చాగల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థులు వి.కార్తీక్ , బి. అనుపమ ఇటీవల జరిగిన ఎన్ ఎం ఎం ఎస్ పరీక్షలో ఎంపిక య్యారు. ఈ సందర్భంగా మంగళవారం విద్యార్థులనుచాగల్లు ఎంఈఓ -2 సుభాకర్ అభినందిస్తూ విద్యార్థులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందజేసే విద్యా ప్రోత్సాహకాలను పొందుతూ ముందుకు వెళ్లాలని తెలియజేశారు. శిక్షణనిచ్చిన గణిత ఉపాధ్యాయులు మోహన కృష్ణను పలువురు అభినందించారు. గణిత ఉపాధ్యాయులు వి. శ్రీనివాస్ విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో తరగతి ఉపాధ్యాయుడు టి .సత్తిరాజు, ఇతర ఉపాధ్యాయులు సాయిరాం ,శర్మ, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలలో సదుపాయాలను ఆధునీకరించాలి : జేసీ ఇలక్కియ

విశాలాంధ్ర - కాకినాడ : ప్రజలలో పుస్తక పఠనాశక్తిని పెంచేలా జిల్లాలోని గ్రంథాలయాలలో సదుపాయాలను ఆధునీకరించాలని జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియ అధికారులను కోరారు. మంగళవారం తూర్పు గోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ బడ్జెట్, సర్వసభ్య సమావేశం సంస్థ పర్సన్ ఇన్‌చార్జి, జాయింట్ కలెక్టర్ ఎస్ ఇలక్కియ అధ్యక్షతన ఆమె ఛాంబర్‌లో జరిగింది. సమావేశంలో తూర్పు గోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ 2023-24 సంత్సరానికి సవరించిన బడ్జెట్ అంచనాలు, 2024-25 సంవత్సరానికి బడ్జెట్ ప్రతిపాదనలపై చర్చించి ఆమోదించారు. వివిధ ప్రభుత్వ గ్రాంటులు, గ్రంథాలయ సెస్ నిధులతో పుస్తకాలు, పత్రికల కొనుగోళ్లు, శాఖా గ్రంథాలయాల భవనాలకు మరమ్మత్తులు, అద్దెల చెల్లింపు, సిబ్బంది జీత భత్యాలు తదితర పద్దుల క్రింద అంచనాలతో ప్రతిపాదనలను రూపొందిచారు. జిల్లాలో శాఖా గ్రంథాలయాలు, గ్రామీణ గ్రంథాలయాలు లేని చోట్ల పుస్తక పంపిణీ కేంద్రాలు ఏర్పాటు, కేర్ టేకర్‌ల నియామకానికి ఆమోదం తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంసథ కార్యదర్శి వివిఎస్ఎస్ వరప్రసాద్, విద్య, పంచాయితీ, వయోజన విద్య, సమాచార పౌర సంబంధాల శాఖల అధికారులు పాల్గొన్నారు.

చంద్రబాబుపై ధ్వజమెత్తిన మంత్రి వేణు, ఎమ్మెల్యే జక్కంపూడి రాజా

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం : రాష్ట్ర సమాచార పౌర సంబంధాల, బీసీ సంక్షేమ శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ, రాజానగరం ఎమ్మెల్యే జక్కంపూడి రాజా మంగళవారం మీడియా సమావేశంలో మాట్లాడారు. సోమవారం కాతేరులో జరిగిన తెలుగుదేశం పిలుస్తోంది రా కదలిరా సభలో పెత్తందారులు, పేదలు అంటూ చంద్రబాబు గొప్పగా నీతులు చెప్పారని, ఆ సభలో నీడ పట్టున చంద్రబాబు ఉంటే, ప్రజలు ఎండలో మగ్గారని దీనిని బట్టి పెత్తందారులు ఎవరో అందరికీ అర్థమైందని ఆయన వ్యాఖ్యానించారు. అబద్దానికి చంద్రబాబు, నిజానికి జగన్ నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. ఎమ్మెల్యే జక్కంపూడి రాజా మాట్లాడుతూ వెన్నుపోట్లు మోసం అబద్ధాల ప్రచారం చంద్రబాబుకు వెన్నతో పెట్టిన విద్యని అన్నారు. గోదావరి పుష్కరాల సందర్భంగా చేసిన హంగామా కారణంగా ప్రజలు ప్రాణాలు కోల్పోయారని, ముందుగా దీనికి క్షమాపణలు చెప్పాకే ఏదైనా చంద్రబాబు మాట్లాడాలని ఆయన సూచించారు.

ఓట్ల తొలగింపు కలకలం

విశాలాంధ్ర - రాజానగరం : ఓటరు ముసాయిదా జాబితా పై ప్రతిపక్షాలు ఇప్పటికే చేసిన అభ్యంతరాలను మండలంలోని అధికారులు నిజం చేస్తున్నారా అనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. నియోజకవర్గంలోని ఓటర్ల జాబితాలో మృతుల పేర్లు ఎక్కువగా కనిపించాయి. అర్హులైన వారు ఓటు కోసం దరఖాస్తు చేసుకుంటే ఓటు హక్కు కల్పించలేదు. కావాలని మరికొందరి పేర్లను ఓటరు తుది జాబితా నుంచి తొలగించారు అనే అనుమానాలు రేకెత్తుతున్నాయి.

తూర్పుగోదావరి జిల్లా రాజానగరం మండలంలోని చక్రద్వారబంధం గ్రామంలోని 179,171,172 బూత్ ల్లో అదే గ్రామానికి చెందిన పలువురు మృతి చెందిన వ్యక్తుల పేర్లు ఓటర్ల తుది జాబితాలో దర్శనం ఇవ్వగా, మరి కొంత మందికి రెండు ఓట్లు ఉన్నట్లు నాయకులు గుర్తించారు. ఇంకొంత మంది అదే గ్రామంలోనే నివసిస్తున్న వ్యక్తులు ఓట్లను తొలగించినట్లు సమాచారం. మొత్తం 3463 ఓటర్లు ఉండగా సంబంధిత అధికారుల, సిబ్బంది నిర్లక్ష్యంతో తుది జాబితాలో తప్పుల తడకగా నిలిచాయి.గ్రామంలో సుమారు 32 మంది మృతి చెందిన వ్యక్తులు పేర్లు జాబితాలో ఉండగా,డబుల్ ఎంట్రీ వున్న వ్యక్తులు ఇద్దరు,గ్రామం నుండి వేరే ఊరు వలస వెళ్లిన వారు నలుగురు ఓట్లను తొలగించకుండా ఓట్లు పదిలంగా ఉండగా, అర్హులైన మరో నలుగురి ఓట్లను తొలగించారు. ఈ మేరకు యూనిట్ ఇన్ ఛార్జ్ సోడసాని త్రిమూర్తులు,170 వ బూత్ ఇన్ ఛార్జ్ మాదబోయిన శ్రీను సంయుక్తంగా తప్పులను సవరించి ఓటర్లుకు న్యాయం చేయాలని సచివాలయం బిఎల్వో మల్లికకు వినతి పత్రం అందజేశారు.

కోడికత్తి శ్రీను తల్లిని పరామర్శించిన అడ్వకేట్ విద్యా ప్రసన్న

విశాలాంధ్ర - ఆలమూరు : విజయవాడలో కోడికత్తి శ్రీను కేసు విషయంలో అతని తల్లిని, సోదరుడిని మంగళవారం ఆలమూరు బార్ అసోసియేషన్ ట్రెజరర్, ప్రముఖ న్యాయవాది, అసోసి యేషన్ ప్రొడక్షన్ ఆఫ్ సివిల్ రైట్స్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ బూసి విద్యా ప్రసన్న కలిసి పరామర్శించారు. ఈ మేరకు ఆమె మాట్లాడుతూ ఈ కేసును మొదటి నుండి అడ్వకేట్ సలీం చూస్తుండగా గత నాలుగు నెలలుగా అసోసియేషన్ ఫర్ ప్రొడక్షన్ ఆఫ్ సివిల్ రైట్స్(ఏపీసిఆర్) సహకరిస్తున్నట్లు ఏపీసిఆర్ ప్రెసిడెంట్, హైకోర్టు న్యాయవాది పిచ్చుకల శ్రీనివాస్ తెలిపారన్నారు. ఏపీసిఆర్ దేశంలో 18 రాష్ట్రాల్లో పని చేస్తుందని, ఈ కేసు విషయంలో వాదనలు పూర్తయ్యాయని, ఫిబ్రవరి మొదటి వారంలో జనిపల్లి శ్రీనివాస్ విడుదలయ్యే అవకాశం ఉందని తమ కుటుంబ సభ్యులకు తెలియజేసి భరోసా కల్పించామన్నారు.

సంస్కరణలో భాగమే సచివాలయ వ్యవస్థ

విశాలాంధ్ర-రాజమహేంద్రవరం రూరల్ :పౌర సేవలను సచివాలయ వ్యవస్థ ద్వారా ఇంటి వద్దకే అందిస్తూ, ప్రజాసేవయే లక్ష్యంగా ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను పూర్తిగా నెరవేర్చి ప్రజా మన్ననలు పొందిన నేత సీఎం జగన్మోహన్ రెడ్డి అని.. ఇది కదా గ్రామ స్వరాజ్యానికి నిజమైన నిర్వచనం అని జిల్లా ఇన్‌చార్జి మంత్రి, రాష్ట్ర బీసీ సంక్షేమం, సమాచార పౌర సంబంధాలు సినిమా ఆటోగ్రాఫీ శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ పేర్కొన్నారు. గుడ్ మార్నింగ్ కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జిమంత్రి వేణుగోపాలకృష్ణ మంగళవారం కడియం వెంకాయమ్మ పేటలో పర్యటించారు. కార్యక్రమంలో మంత్రి వేణు వెంట ఎంపీటీసీ అయితరెడ్డి మంగతాయారు, ఎంపీడిఓ కే. రత్న కుమారి, ఈఓపిఆర్డి వై ఎస్ ఎస్ లక్ష్మి, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర

గోదావరి జిల్లా

కాకినాడ, తూర్పుగోదావరి, కోనసీమ

యువత దృష్టి మరల్చేందుకు మతోన్మాదం తెరపైకి

అమలాపురంలో ఏఐవైఎఫ్ నిరసన

విశాలాంధ్ర - అమలాపురం : యువత దృష్టి మరల్చడానికి మతోన్మాదాన్ని తెరపైకి తెచ్చారని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి బందారు బాలకృష్ణ విమర్శించారు. రాష్ట్ర యువజన సమైఖ్య రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా మంగళవారం డాక్టర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కేంద్రం అమలాపురంలో ఈదరపల్లి వంతెన వద్ద గల కామ్రేడ్ చింతపల్లి కృష్ణమూర్తి స్మారక స్థూపం వద్ద రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు యువత ఉద్యోగ, ఉపాధికి వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఎఐవైఫ్ నిరసన చేపట్టింది. విద్య, ఉద్యోగం, ఉపాధి, ఆరోగ్యం, నివాసం, అంశాల్లో దేశంలో, రాష్ట్రంలో యువత చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని. అన్ని శాఖలలో ఉన్న ఖాళీలు భర్తీ చేయడం లేదని, యువతకు ఉద్యోగావకాశాలు లేక ఆత్మ హత్యలు చేసుకుంటున్నారని, ఉపాది మార్గాలు లేక యవత వివాహాలు చేసుకోవడం లేదని, చాలీచాలని వేతనాలతో కుటుంబాలకు దూరంగా ఉండి కుటుంబ జీవితం కోల్పోతున్నారని అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీజీ, 2014 దేశంలో నిరుద్యోగులకు సాలీనా రెండు కోట్లు ఉద్యోగాలు కల్పిస్తామని అన్నారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి జగన్ ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీచేయడం కోసం ప్రతి ఏడాది జాబ్ కేలండర్ ప్రకటించి యువతకు ఉద్యోగాలు కల్పిస్తామని పాదయాత్రలో హామీ ఇచ్చారని ఆచరణలో అమలు చేయలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐవైఫ్ జిల్లా కన్వీనర్ బందారు బాలకృష్ణా, కో-కన్వీనర్ ఉగ్గిరాల సురేష్‌లు నాయకత్వం వహించారు.

ఇళ్ల స్థలాల అవకతవకలు జరిగాయంటూ రోడ్లపై బైఠాయించిన మహిళలు

విశాలాంధ్ర- గోకవరం: వైసీపీ ప్రభుత్వం ఇళ్ల స్థలాల పేరుతో ప్రజలను వేధిస్తుందంటూ గోకవరం గ్రామానికి చెందిన మహిళలు, ప్రజలు రోడ్డు ఎక్కారు. వివరాల్లోకి వెళితే 11 వ వార్డు 12వ వార్డు లో అర్హులైన లబ్ధిదారులు 42 మంది ఎంపిక కాగా అందులో కొంతమందికి మాత్రమే ఇళ్ల పట్టాలు రిజిస్ట్రేషన్లు చేస్తున్నారని, అది ఒకరిని తప్పించి మరొకరికి పట్టాలిస్తున్నారని ఇది ఎంతవరకు న్యాయమని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. జగన్మోహన్ రెడ్డి కులం చూడం... మతం చూడం.. ప్రాంతం చూడమని గత నాలుగు సంవత్సరాల నుండి గొప్పలు చెబుతున్నాడే తప్ప నిజమేనా అర్హులకు న్యాయం జరగలేదని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. తమకు న్యాయం చేయాలని గోకవరం గ్రామ సచివాలయం ఎదురుగా ఉన్న రోడ్డుపై బైఠాయించి ధర్నా కార్యక్రమం నిర్వహించారు. విషయం తెలుసుకున్న స్థానిక ఎస్సై నాగరాజు సంఘటన స్థలానికి చేరుకొని తహసీల్దార్ శ్రీనివాస్ కు పరిస్థితిని వివరించగా పరిస్థితి చక్కదిద్దేందుకు ఎంఆర్ఓ శ్రీనివాస్ మహిళలతో మాట్లాడారు. ఎమ్మార్వో ఇచ్చిన వివరణతో మహిళలు అంగీకరించకపోగా గతంలో అర్హులైన జాబితాలో లబ్దిదారులను ప్రక్కకు పెట్టి, కొంతమందికే ఇళ్ల స్థలాలు పంపకాలు మంచిది కాదని ఇస్తే అందరికీ ఒకేసారి కేటాయింపులు జరగాలని ఎమ్మార్వో శ్రీనివాస్ కు తెలియజేశారు.

ఏపికి ప్రత్యేక హెూదా కల్పించాలని ఆమ్ ఆద్మీ ధర్నా

విశాలాంధ్ర - మామిడికుదురు : ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హెూదా కల్పించాలని, విభజన హామీలు తక్షణమే అమలు చేయాలని కోరుతూ ఆమ్ ఆద్మీ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం మామిడికుదురు సెంటర్లో ధర్నా నిర్వహించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఆమ్ ఆద్మీ పార్టీ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు నల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఏపికి ప్రత్యేక హెూదా కల్పించే వరకు ఆమ్ ఆద్మీ పార్టీ ప్రజల తరపున పోరాటం చేస్తుందని, విభజన హామీలు అమలులో కేంద్ర ప్రభుత్వం వైఫల్యం చెందిందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గుడపాటి విజయ్ కుమార్, కొత్తపేట నియోజక వర్గ కన్వీనర్ మెర్ల శాస్త్రులు, రాజోలు నియోజక వర్గ కన్వీనర్ కాశేశ్వర రావు, అమలాపురం నియోజక వర్గ కన్వీనర్ పెయ్యల పవన్ సూర్య, కార్యకర్తలు దిగుమర్తి ప్రసన్న కుమార్, ఉల్లంపర్తి యేసు, వసంతాడ సాగర్ బాబు, బయ్యా మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

గాంధీ వర్ధంతి

విశాలాంధ్ర-దేవరపల్లి: దేవరపల్లి మండల దుద్దుకూరులో మంగళవారం నాడు జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి నిర్వహించారు. దేవరపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వెలగ రామకృష్ణ, పిసిసి కిసాన్ సెల్ ఉపాధ్యక్షుడు కాకర్ల శ్రీ హరిబాబు మహాత్మా గాంధీ శిలా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వెలగ రామకృష్ణ, కాకర్ల శ్రీహరి మాట్లాడుతూ భారతజాతి గర్వించదగ్గ నేత మహాత్మా గాంధీ అన్నారు. మహాత్మా గాంధీ భారతదేశంలో పుట్టడం మన అదృష్టమని పేర్కొన్నారు. అహింస ద్వారా స్వాతంత్ర్యం తీసుకొచ్చిన ఘనత ఆయనదేనన్నారు. ఈ కార్యక్రమంలో గోపాలపురం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షుడు చాపల కృష్ణ చైతన్య, కాంగ్రెస్ నేతలు నాళం సూరిబాబు, గుత్తికొండ సూరిబాబు, శ్రీను, పాకా చిన్నబ్బాయి ,చాపల వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు. దేవరపల్లి మండలంలో ఆయా గ్రామాల్లో మహాత్మా గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

రా కదలిరాకు తరలివెళ్లిన నేతలు

విశాలాంధ్ర-దేవరపల్లి: రాబోవు అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన పార్టీ ఘనవిజయం సాధించి రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని గోపాలపురం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి మద్దిపాటి వెంకట రాజు, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి డి సువర్ణ రాజు, నియోజకవర్గ టిడిపి పరిశీలకులు, మాజీ ఎమ్మెల్యే అయితా బత్తుల ఆనందరావు పేర్కొన్నారు. రాజమహేంద్రవరం కాతేరులో జరిగే రా కదలిరా కార్యక్రమం విజయవంతం కోసం దేవరపల్లి డైమండ్ సెంటర్లో గోపాలపురం నియోజకవర్గం టిడిపి జనసేన నాయకులు కార్యకర్తలు తరలి వెళ్లారు. మద్దిపాటి వెంకటరాజు, డి సువర్ణరాజు, అయితా బత్తుల ఆనందరావు జెండా ఊపి రాజమండ్రి వెళ్లే వాహనాలకు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో రాక్షస పరిపాలనకు చరమగీతం పాడాలన్నారు. వైసీపీ ప్రభుత్వంలో దళితులకు, మహిళలకు రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో దేవరపల్లి మండల టిడిపి అధ్యక్షుడు అనిల్, గోపాలపురం మండల టిడిపి అధ్యక్షుడు రంగల సత్యనారాయణ, టిడిపి సీనియర్ గన్నమని హరికృష్ణ, జనసేన నేతలు కాట్నం గణేష్ ప్రదీప్ నియోజకవర్గంలోని టిడిపి జనసేన పార్టీ నేతలు కార్యకర్తలు వాహనాలతో కాతేరు తరలి వెళ్లారు.

ఇళ్ళ పట్టాలకు త్వరలో రిజిస్ట్రేషన్ల ప్రక్రియ

విశాలాంధ్ర - కాకినాడ : నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు పథకంలో మంజూరైన ఇళ్ళ స్థలాలపై లబ్ధిదారులకు పూర్తిస్థాయి హక్కు కల్పించేందుకు ఆయా స్థలాలకు ప్రభుత్వం రిజిస్ట్రేషన్లు చేయనుందని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ సీహెచ్ నాగనరసింహారావు చెప్పారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లపై మంగళవారం కార్పొరేషన్ కార్యాలయంలో సంబంధిత అధికారులు, ఉద్యోగులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సచివాలయాల వారీగా ఇళ్ల స్థల లబ్ధిదారులందరినీ గుర్తించి రిజిస్ట్రేషన్లు చేయించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు.

కోవిడ్‌తో మృతి చెందిన వైద్యులంతా అమరవీరులే

విశాలాంధ్ర -భీమవరం టౌన్ : కోవిడ్ మహమ్మారి దేశం మీద విజృంభిస్తున్న సమయంలో వైద్య సహకారాలు అందించి అమరులైన వైద్యులంతా అమరవీరులేనని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్ష,కార్యదర్శులు డాక్టర్ జి. బాలకృష్ణంరాజు, డా.ఎస్ శంకర్ కుమార్ వర్మ అన్నారు.

మంగళవారం భీమవరం లీలాకృష్ణ గ్రాండ్ లో ఐఎంఏ భీమవరం శాఖ ఆధ్వర్యంలో కోవిడ్ అమర వైద్యుల దినోత్సవాన్ని నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ. ఆంధ్రప్రదేశ్లో సుమారు 124 మంది వైద్యులు, రోగులకు వైద్యం చేస్తుండగా కోవిడ్ మహమ్మారితో మృతి చెందారని వారు చేసిన సేవలు మరువలేనివన్నారు. వారి మృతికి కొద్దిసేపు మౌనం పాటించి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఐఎంఏ, ట్రెజరర్ కె. బాలమురళి కృష్ణ, సభ్యులు యువి రమణరాజు, జివి విశ్వేశ్వరరావు, జి రామకృష్ణంరాజు, ఎస్ అనిల్, ఎంవి రమణ, స్వరాజ్యలక్ష్మి, రంగారావు, జగదీశ్వరి, చలపతిరావు, ప్రభాకర్, చెరుకువాడ రంగసాయి, నరసింహరాజు, కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

ఫిబ్రవరి 1న ధర్నా -ఎపిటిఎఫ్

విశాలాంధ్ర -భీమవరం: రాష్ట్రంలో పనిచేస్తున్న మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యలను సత్వరం పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి ఒకటో తేదీనన కలెక్టర్ కార్యాలయం వద్ద నిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ పశ్చిమగోదావరి జిల్లా శాఖ అధ్యక్షులు జి .ప్రకాశం, ప్రధాన కార్యదర్శి బీ.వీ.నారాయణ ఓ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బదిలీలు, ప్రమోషన్లు, సర్వీస్ రూల్స్ తదితర డిమాండ్లతో ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర సంఘం పిలుపులో భాగంగా చేపట్టిన ధర్నాలో ఉపాధ్యాయులందరు పాల్గనాలని వారు కోరారు.

వైద్య ఖర్చులకు రూ.50 వేల ఆర్థిక సహాయం

విశాలాంధ్ర-నరసాపురం: మాట్లాడే పెదవులు కన్నా.... సాయం చేసే చేతులు మిన్న అని చెప్పిన మదర్ థెరిస్సా మాటలకు కొవ్వలి రామ్మోహన్ నాయుడు సేవలు ప్రతిరూపంగా నిలిచాయి. సంఘ సేవకులు, టిడిపి నాయకులు, కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ కొవ్వలి రామ్మోహన్ నాయుడు పేదల వైద్య ఖర్చులకు వేలాది రూపాయిలను ఆర్థిక సహాయం అందించి ఆయా కుటుంబాలకు అండగా నిలిచారు.

ఆపదలో ఉన్నవారికి లేదనకుండా ఆర్థిక సహాయం అందించి తన సేవాతత్పతను చాటుకుంటున్నారు. తెదేపా పట్టణ కార్యదర్శి కొల్లు పెద్దిరాజు మనుమడు తిరుమాని చోక్షిత్ శ్రీవర్మ అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ జూబ్లీహిల్స్ అపోలో హాస్పిటల్స్ లో చికిత్స పొందుతున్నాడు.కొవ్వలి రామ్మోహన్ నాయుడును పెద్ది రాజు కలిసి మనవడు అనారోగ్య పరిస్థితిని వివరించారు. చిన్నారి కష్టం తెలుసుకున్న నాయుడు సహృదయంతో ఆలోచించి పెద్దిరాజు భుజం తట్టి రూ. 50వేలును కొవ్వలి ఫౌండేషన్ ద్వారా తక్షణ సహాయంగా అందించారు.

లింగ నిర్ధారణ నియంత్రణ దుర్వినియోగం నివారణచట్టం పై అవగాహన సదస్సు

విశాలాంధ్ర - ఏలూరు: మంగళవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాద్ సేవాధికార సంస్థ భవనం నందు మంగళవారం జిల్లాలోని రేడియాలజిస్టులకు, ల్యాబ్ టెక్నీషియన్ లకు, పిసిఅండ్ పి ఎన్ డి టి యాక్ట్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా

ఆయన మాట్లాడుతూ సంబంధిత డాక్టర్ల అనుమతితోనే పరీక్షలు నిర్వహించాలని పరీక్ష వివరాలను బయటకు వెలువరించరాదని, చట్ట వ్యతిరేకమైన చర్యలకు పాల్పడిన వైద్య పరీక్షా కేంద్రాల పైన, హాస్పటల్ పైన చట్టపరమైన చర్యలు తీసుకుంటారన్నారు.నేటి సమాజంలో భ్రూణ హత్యలు పెరిగినవని శిశువు ఆడ, మగ తెలుసుకుని పితృస్వామ్య వారసత్వ చట్టాలు, సాంస్కృతిక పద్ధతుల కారణంగా సాంప్రదాయకంగా ఆడపిల్లల కంటే మగ పిల్లలకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుంది, మగ బిడ్డ పుట్టే వరకు కుటుంబాల పిల్లల్ని కలిగి ఉండటం కొనసాగించడానికి దారితీసింది, ఆడ శిశువులను వధించడం జరుగుతుందని క్రమంగా సమాజంలో స్త్రీల సంఖ్య తగ్గిపోతుంది వీటిని నివారించడానికి చట్టాన్ని రూపొందించారని తెలియజేశారు. వైద్య పరీక్షా కేంద్రాలు ఎటువంటి ఒత్తిడిలకు తలవంచకుండా చట్టప్రకారం నడుచుకోవాలని,ప్రతి పరీక్ష కేంద్రం నందు ఈ చట్టం విధివిధానాల ప్రదర్శించే బోర్డును తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వినియోగదారుల ఫారం కమిషన్ మెంబర్ కె ఎస్ నాగలక్ష్మి, డిప్యూటీ డెమో నాగరత్నం, ప్యానల్ లాయర్ జీవి భాస్కర్ జిల్లాలోని రేడియాలజిస్టులు, ల్యాబ్ టెక్నీషియన్లు తదితరులు పాల్గొన్నారు.

మహిళ వాకర్స్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర-ఏలూరు: ఏలూరు స్థానిక ఏ ఎస్ ఆర్ స్టేడియంలో మహిళ మార్నింగ్ వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బాబు డెంటల్ కేర్ డాక్టర్ పుచ్చల రాజేశ్వరి బి. డి. ఎస్ ., ఎం.డి.ఎస్. రూట్ కెనాల్ దంత వైద్యులు నిపుణులు,

వారి సిబ్బందితో వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కర్రీ అరుణ, సెక్రెటరీ మేరీ మాణిక్యం, ట్రెజరర్ రామ్ సత్యవతి, అధిక సంఖ్యలో మహిళా వాకర్స్ ,పిల్లలు తదితరులు పాల్గొన్నారు. అనంతరం నిరుపేదలకు, వాకర్స్ అందరికీ సేవలందించిన డాక్టర్‌ని వాకర్ అసోసియేషన్ సభ్యులు బొకే, దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు.

30 లింగపాలెం 03 : గ్రామానికి వచ్చిన జేసి

రామాలయానికి విచ్చేసిన జాయింట్ కలెక్టర్

విశాలాంధ్ర - లింగపాలెం : జాయింట్ కలక్టర్ లావణ్య వేణి ముడిచర్లలో పర్యటించారు. గ్రామంలోని రామాలయంలో విగ్రహాలకు కిరీటాలు అందించాలని ఆలయ కమిటీ వారు ఆహ్వానించగా ఈమె విచ్చేశారు. సీతారాములకు, లక్ష్మణ, ఆంజనేయులకు కిరీటాలు అమర్చారు. కన్నుల పండుగగా కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో సర్పంచ్ రావి రమాదేవి కొండలు, ఆలయ కమిటీ నాయకులు తాళ్ళూరి సత్యనారాయణ, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్‌ను సన్మానించారు. గ్రామానికి విచ్చేసిన ఈమెకు పలు సమస్యలు వివరించగా పరిష్కరిస్తానని తెలిపారు.

జయరాజుకు సేవా పురస్కారం

విశాలాంధ్ర - పెంటపాడు: మండలంలో గృహ నిర్మాణ శాఖ ఉద్యోగిగా పనిచేస్తున్న కూరపాటి జయరాజుకు 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా పెంటపాడు మండలంలో గృహ నిర్మాణ శాఖలో చేసిన కృషిని గుర్తించి జిల్లాలోని ఉత్తమ ఉద్యోగిగా పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి చేతుల మీదుగా సేవా ప్రశంసాపత్రం అందించి సత్కరించారు. ఈ సందర్భంగా గృహ నిర్మాణ శాఖ పిడి. డా.ఆర్ సి.ఆనంద్ కుమార్, డిఈ. కే వి వి ఎస్ ప్రసాద్, ఏఈ. డి.రాజేంద్ర

కుమార్,ఎంపీడీవో బాలాజీ వెంకటరమణ, ఎమ్మార్వో జీవి శేషగిరి, ఎం ఏ ఓ పార్థసారథి,వర్క్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ జయరాజుకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మా ఉద్యోగి జిల్లా స్థాయిలో సేవ పురస్కారం అందడం మండలానికి గర్వకారణం అన్నారు.

ఘనంగా మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలు

విశాలాంధ్ర-టి నరసాపురం: టి నరసాపురంలో జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి వేడుకలు ఆర్యవైశ్య సంఘం, వాసవీ క్లబ్ ల ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాంతి అహింసా మార్గంలో

దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన మహా వ్యక్తి గాంధీజీ అన్నారు.ఈ కార్యక్రమంలో మాదంశెట్టి మల్లికార్జున రావు, అద్దంకి రవి, అద్దంకి రామకృష్ణ, మండం ఆదిత్య కుమార్, నల్లూరి శ్రీనివాస్, పసుమర్తి రాము, పరిమి నాగేశ్వరరావు, కొనకళ్ల శ్రీనివాస్, అద్దంకి జగ్గారావు, జూలూరి నగేష్ తదితరులు పాల్గొన్నారు.

ఔను...వాళ్ళిద్దరూ ఒకటయ్యారా!

విశాలాంధ్ర - చాట్రాయి : ఔను...వాళ్ళిద్దరూ ఒకటయ్యారా..? చూపులు కలిసిన శుభవేళ....? అంటే సినిమా టైటిల్ అనుకోకండి.... తెదేపా చాట్రాయి మండల ప్రముఖ నాయకులు సారథి సాక్షిగా చేయి చేయి కలిపిన ఫోటో సామాజిక మాధ్యమాలో చక్కర్లు కొట్టడం చర్చినీ

యాంశమైంది. రోజు రోజుకి అసెంబ్లీ ఎన్నికల వేడి పెరుగుతున్న కొద్దీ ఎన్నో చిత్రాలు చూడాల్సిన పరిస్థితి ఎదురవుతుంది. ఏ పార్టీ గెలుస్తుంది అనేది ఒక చర్చ అయితే తెలుగుదేశం పార్టీలో సీటు ఎవరిది అనేది ప్రధాన భూమిక పోషిస్తుంది. ప్రజా సమస్యలు, రాజకీయ విధి విధానాలకు తిలోదకాలు ఇచ్చి సీటు చుట్టూ తిరగడమే పార్టీని తిప్పడమే ప్రధాన ఎజెండాగా మారింది. తెలుగుదేశం పార్టీ నూజివీడు అభ్యర్థిగా చంద్రబాబు నాయుడు తనకు కన్ఫాం చేసారని సహకరించాలని వైసిపి ఎమ్మెల్యే కొలుసుపార్దసారది కొద్దిమందికి ఫోన్లు చేసిన దగ్గర నుండి సారథి ఎవరెవరికి ఫోన్ చేసారు? చాట్రాయి మండలంలో నాయకుల ఫోన్ నెంబర్లు సారధికి ఇచ్చింది ఎవరు...? వాళ్ళు మొత్తం ఆ ముఠా వాళ్లే కదా...? ఇలా తీవ్రమైన చర్చలు జరుగుతున్న నేపథ్యంలో .పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే రీతిలో వ్యవహరిస్తున్న ప్రముఖ నాయకులు సారధి ముందు కరచాలనాలు చేస్తూ ఫోటోలకు ఫోజులు ఇవ్వడం పెద్ద ఎత్తున చర్చలు జరుగుతున్నాయి. నియోజకవర్గ ఇన్‌చార్జికి నచ్చినట్లే ఉండాలని వాదించే వాళ్ళు...... ఇన్‌చార్జికి నచ్చని వాళ్ళు చివరికి ఎన్టీఆర్ జయంతి, వర్ధంతి కార్యక్రమాలు చేసిన ఆపదలో ఉన్న వాళ్ళని ఆదుకున్న పార్టీ వ్యతిరేక కార్యకలాపాలుగా ముద్ర వేసిన వాళ్ళు ....ప్రచారం చేసిన వాళ్ళు ముద్దరబోయిన వెంకటేశ్వరరావే టిడిపి అభ్యర్థని వాదించేవాళ్లు... అతనిని ఎట్టి పరిస్థితుల్లో మార్చరనేవాళ్లు ఎవరు చెప్పారని సారధి దగ్గరకు పరుగు పరుగున వెళుతున్నారని పలువురు అంటున్నారు. 10 ఏళ్ళ నుంచి తెలుగు దేశం పార్టీని నమ్ముకుని నూజివీడులోనే తిరుగుతుంటే.. పత్రికా ముఖంగా నేనే అభ్యర్థిని అని ముద్దరబోయిన పత్రికలకు చెప్పుకుంటుంటే వైసిపి ప్రతినిధి దగ్గరకు ఎలా వెళుతున్నారని పలువురు అంటున్నారు.

ఔత్సాహిక పారిశ్రామికవేత్తల దరఖాస్తులను నిర్దేశిత సమయంలో ఆమోదించాలి

విశాలాంధ్ర-ఏలూరు: పిఎంఇజిపి లబ్దిదారులు ఆయా పరిశ్రమల ఏర్పాటుకు చేసుకునే సమగ్ర ప్రాజెక్ట్ రిపోర్టు, ధరఖాస్తుల్లో లోటుపాట్లు లేకుండా అవగాహన పరచాలని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్

సంబంధిత అధికారులకు సూచించారు. స్థానిక కలెక్టరేట్ గౌతమీ సమావేశ హాలులో మంగళవారం జిల్లా పరిశ్రమలు, ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పారిశ్రామికాభివృద్ధికి, నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి పథకాలు మంజూరుకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నదని , అందుకు తగిన విధంగా అధికారులు, బ్యాంకర్లు చర్యలు తీసుకోవాలన్నారు. పిఎంఇజిపి కింద పరిశ్రమల ఏర్పాటుకు డిఐసి, కెవిఐసి, కెవిఐబి ద్వారా బ్యాంకులకు సమర్పించే దరఖాస్తుల్లో మార్గదర్శకాలకు అనుగుణంగా సరైన రీతిలో చేసిన దరఖాస్తులు, సరైన విధానంలో సమర్పించని ధరఖాస్తులను, ఫీజిబిలిటి నివేదికల్లో కొన్నింటిని తన దృష్టికి తీసుకువస్తే వాటిలో కొన్నింటిని ఎంపికచేస్తామని వాటిని ఎంఎస్ఎంఇ శిక్షణా అవగాహన కార్యక్రమంలో లబ్దిదారులకు చూపించి వాటిలో వున్న వ్యత్యాలను చూపి వారికి అవగాహన పరచాలని పరిశ్రమల అధికారులను కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల కేంద్రం జిఎం ఆదిశేషు, ఎపిఐఐసి జెడ్ఎం బాబ్జి, డిపిఓ టీ. శ్రీనివాస్ విశ్వనాథ్, ఉప రవాణా కమిషర్ శాంతి కుమారి, ఏలూరు నగరపాలక సంస్థ కమిషనర్ ఎస్. వెంకటకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

బూరుగగూడెం అభివృద్ధిపై అస్త్రం సంధించిన రామకోటయ్య

విశాలాంధ్ర-చాట్రాయి: గడచిన నాలుగు సంవత్సరాలుగా బూరుగుగూడెం గ్రామంలో ఆర్‌డబ్ల్యూఎస్,ఆర్ అండ్ బి శాఖల్లో జరిగిన అభివృద్ధిపై పనులు వివరాలు కోసం మాజీ శాసనసభ్యులు రామకోటయ్య మరో అస్త్రాన్ని సంధించారు. చాట్రాయి మండలం బూరుగూడెం గ్రామం వైకాపాకి కంచుకోట స్థానిక ఎన్నికల్లో ప్రత్యర్థులు పోటీ చేయడానికి కూడా అభ్యర్థి దొరకని గ్రామం, ప్రముఖ వైసిపి నాయకులు రాష్ట్ర నాయకుల

సొంత గ్రామంలో నూజివీడు మాజీ శాసనసభ్యులు చిన్నం రామకోటయ్య పంచాయతీరాజ్ శాఖలో గ్రామంలో జరిగిన అభివృద్ధి పనుల పై సమాచార హక్కు చట్టంలో సమాచారం తీసుకోవడం విశాలాంధ్రలో వార్త కథనం రావడంతో రూ.22 లక్షలతో పోసిన గ్రావెల్ రోడ్ ఎక్కడ అని గ్రామంలో చర్చలు ప్రారంభం కావడం రోడ్లు పోయడం కూడా ప్రారంభం కావడం ఆసక్తికరంగా మారింది. ఈనేపథ్యంలో రామకోటయ్య ఆర్ అండ్ బి, ఆర్డబ్ల్యూఎస్ శాఖ ద్వారా జరిగిన పనులు వివరాలు కూడా తెలియజేయాలని మరోసారి సమాచార హక్కు చట్టం ద్వారా అడిగినట్లు విశాలాంధ్రకు తెలిపారు. ఇప్పటికే గత కొన్ని నెలల క్రితం బురుగ గూడెంలో బురద మడుగులు అనే శీర్షికతో వార్తా కథనాని ప్రచురించినప్పుడు పెద్ద ఎత్తున చర్చినీయాంశమైంది. డ్రైనేజీ కట్టినట్లు రికార్డు చేసి బిల్లులు మార్చుకొని ప్రభుత్వం నిధులు స్వాహా చేశారని కొంత కాలంగా చర్చలు జరుగుతూనే ఉన్నాయి. గతంలో కొంతమంది సమాచార హక్కు చట్టంలో డ్రైనేజీ నిర్మాణం గురించి మండల అధికారులను వివరాలు అడిగిన అధికార పార్టీ నాయకులు ఆదేశాలకు అడుగులకు మడుగులు వత్తుతూ సమాచారం ఇవ్వలేదని పలువురు చర్చించుకోవడం గమనార్హం.

నిరసన దీక్షకు టిడిపి మద్దతు

విశాలాంధ్ర - నూజివీడు టౌన్ : చింతలపూడి ఎత్తిపోతలను పూర్తి చేయాలని కోరుతూ నూజివీడు సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద నూజివీడు

నియోజకవర్గం ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో మంగళవారం చేపట్టిన నిరసన దీక్షా శిబిరాన్ని టిడిపి తమ నైతిక మద్దతు తెలియజేసింది. దీక్ష శిబిరాన్ని సందర్శించిన టిడిపి నూజివీడు నియోజకవర్గం ఇన్చార్జి ముద్దరబోయిన వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఎంతో దూర దృష్టితో తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు చింతలపూడి ఎత్తిపోతలను చేపట్టారని అన్నారు. పట్టిసీమను పూర్తి చేసి గోదావరి కృష్ణ నదులు అనుసంధానం చేసిన చంద్రబాబు నూజివీడు డివిజన్లోని మెట్ట ప్రాంతం నియోజకవర్గాలైన తిరువూరు, నూజివీడు, మైలవరం, గన్నవరం నియోజకవర్గాలలో సాగు,త్రాగునీటి కష్టాలను తీర్చేందుకు చింతలపూడి ఎత్తిపోతల ఫేజ్ -2 ను ప్రారంభించి శరవేగంగా నిర్మాణ పనులను చేపట్టారన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు మలిశెట్టి జగదీష్, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి తలపంటి రాజశేఖర్, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కాపా మద్దతు: చింతలపూడి ఎత్తిపోతల పథకం ఫేజ్ 1,2 వెంటనే పూర్తి చేయాలని కోరుతూ రైతు సంఘం చేపట్టిన నిరసన దీక్షకు టిడిపి సీనియర్ నాయకులు ఏఎంసీ మాజీ చైర్మన్ రావిచెర్ల సర్పంచ్ కాపా శ్రీనివాసరావు దీక్ష శిబిరం సందర్శించి మద్దతు తెలిపారు.

గురుకుల పాఠశాలలో గాంధీ వర్ధంతి

విశాలాంధ్ర-దేవరపల్లి: దేవరపల్లి మండలం గౌరీపట్నం గ్రామంలో శ్రీ వెంకటేశ్వర గురుకుల విద్యాలయంలో జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి కార్యక్రమం ప్రిన్సిపాల్ బి. కోటేశ్వరరావు లావణ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర మానవత కన్వీనర్, దేవరపల్లి మండల బాలోత్సవ కమిటీ అధ్యక్షులు బలుసు సత్యనారాయణ పాల్గొని మహాత్ముని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జాతిపిత మహాత్మా గాంధీ దేశ స్వతంత్ర ఉద్యమంలో అహింస మార్గంలో నడిపించారని అన్నారు. ఈ కార్యక్రమం లో మండల మానవత ఉపాధ్యక్షులు ఆచంట సుభాష్ చంద్రబోస్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిసిన రామారావు

విశాలాంధ్ర-కొవ్వూరు : రా కదలిరా మహాసభలో టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడును మర్యాద పూర్వకంగా కలిసి కొవ్వూరు జనసేన పార్టీ ఇంచార్జ్, టీవీ రామారావు మర్యాదపూర్వకంగా

కలిశారు ఈ సందర్భంగా టీవీ రామారావును ఆయన బాగోగులను అడిగి తెలుసుకున్నారు. చంద్రబాబు నాయుడు చేతికి దప్పు ఇచ్చి ఆయన చేత వాయింప చేశారు. కొవ్వూరు నియోజవర్గం నుంచి భారీ సంఖ్యలో జనసేన పార్టీ నాయకులు వీర మహిళలు జనసైనికులు అదేవిధంగా కదలిరా మహాసభకు భారీ సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

వైకాపా శ్రేణులు పార్టీ విజయానికి సహకరించాలి

విశాలాంధ్ర-కొవ్వూరు : వైకాపాశ్రేణులు ప్రజలు తనను ఆదరించి గెలిపించాలని గోపాలపురం ఎమ్మెల్యే, కోవూరు నియోజకవర్గ ఇన్చార్జ్ తలారి వెంకట్రావు కోరారు. కొవ్వూరు మండలం, సీతంపేట గ్రామంలో

మన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులను కలిసి తనను పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ అన్న పేదల సంక్షేమం కోసం ఎన్నో పథకాలను అమలు చేశారన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ కాకర్ల నారయుడు, తొగుమ్మి సర్పంచ్ ఉప్పులూరు సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

గోకవరంలో మహాత్మా గాంధీ వర్ధంతి

విశాలాంధ్ర- గోకవరం : మండల కేంద్రమైన గోకవరంలో స్థానిక మహాత్మా గాంధీ సెంటర్ నందు వైకాపా ఎస్సీ సెల్ కార్యదర్శి వరసాల ప్రసాద్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ 76 వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ

కార్యక్రమానికి మాజీ సర్పంచ్ దాసరి చినబాబు ముఖ్య అతిథిగా పాల్గొని గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్సీ సెల్ కార్యదర్శి వరసాల ప్రసాద్ మాట్లాడుతూ గాంధీజీ కలలు కన్న గ్రామ సచివాలయాలతో గ్రామ అభివృద్ధిలు పెంపొందించబడ్డాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు, గుబ్బలమ్మ ఆలయ చైర్మన్ నరాలు శెట్టి నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఐ రమణకు వీడ్కోలు శ్యామ్ సుందర్‌కు స్వాగతం

విశాలాంధ్ర - తాళ్ళపూడి : తాళ్ళపూడి ఎంపీపీ జొన్నకూటి పోసిరాజు, ఎస్సి సెల్ నాయకులు సిర్ర గంగారావు ఆధ్వర్యంలో తాళ్ళపూడి మండలం నుండి బదిలీ అయిన ఎస్సై కె.వి.రమణ కు వీడ్కోలు చెబుతూ, తాళ్ళపూడి మండలానికి కొత్తగా నియమించబడిన ఎస్సై శ్యామ్ సుందర్ కు స్వాగతం చెప్పారు. మండల పరిషత్ కార్యాలయం లో జరిగిన ఈ కార్యక్రమంలో మండల ఏ.ఎస్.ఓ జోడాల వెంకట రమణ ఎస్సై రమణ సేవలను కొనియాడారు. తాళ్ళపూడి మండలానికి వచ్చిన దగ్గర్నుంచి జరిగిన అనేక సంఘటనలు మండల ప్రజల సహకారం వెలకట్టలేనిదని ఎస్సై రమణ అన్నారు. కొత్తగా వచ్చిన ఎస్సై శ్యామ్ సుందర్ కు ఆహ్వానం పలికారు. మండలం లోని పలు గ్రామాల వైకాపా నాయకులు పప్పొప్పుల నాని, ఎడ్ల నాగబాబు, జె.సి.బి. పోసిబాబు, ఎస్సి నాయకులు గూడా రాజు, గండి రాంబాబు, వి. అశోక్, నుతంగి సురేష్, సూరయ్య, యాళ్ల బాబూ రావు, ఎలిపో ప్రభాకర రాజు, తదితరులు పాల్గొన్నారు.

రాజోలు తాలూకా శెట్టిబలిజ యువజన సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్‌గా సురేంద్ర

విశాలాంధ్ర - మామిడికుదురు : రాజోలు తాలూకా శెట్టిబలిజ యువజన సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మామిడికుదురు మండలం ఆదుర్రు గ్రామానికి చెందిన పితాని సురేంద్ర (సూరి) ఎన్నికయ్యారు. శెట్టిబలిజ యువ జన సంఘం సమావేశంలో తనని వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎన్నుకున్నారని సురేంద్ర స్థానిక విలేఖరులకు తెలిపారు. సంఘం

అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని తన ఎన్నికకు సహకరించిన రాజోలు తాలూకా శెట్టిబలిజ సంక్షేమ సంఘం పెద్దలకి, యువజన సంఘం సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

రోడ్డు భద్రతపై అవగాహన

విశాలాంధ్ర- నూజివీడు : 35 వ జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల కార్యక్రమంలో భాగంగా "రహదారి భద్రత మనందరి బాధ్యత" అనే అంశంపై నూజివీడు ఆటో డ్రైవర్స్, మాక్సీక్యాబ్, మోటార్ క్యాబ్ డ్రైవర్స్, యజమానులు రోడ్డు భద్రత పై నూజివీడు పట్టణంలోని స్త్రీ శక్తి భవనంలో మంగళవారం ఉదయం అవగాహన కార్యక్రమం నిర్వ హించారు.

ఈ కార్యక్రమంలో నూజివీడు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ జి.నాగమురళి మాట్లాడుతూ ఆటోలో ఓవర్ లోడ్ పాసెంజర్లను ఎక్కించుకొని ప్రయాణిస్తున్న సమయంలో ఏదైనా ప్రమాదం జరిగితే, వాహన యజమానికి ప్రయాణిస్తున్న ప్రయాణికులకు ఇన్సూరెన్స్ వర్తించదని తెలిపారు.వాహనాన్ని నడిపేవారు ప్రతి ఒక్కరు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నూజివీడు మోటారు వెహికిల్ ఇన్స్పెక్టర్ జి.నాగ మురళి, నూజివీడు డిపో మేనేజర్ సి.హెచ్. సూర్య పవన్ కుమార్, ఏలూరుజిల్లా ఆర్టీసీ పి.ఆర్.ఓ. కె.ఎల్.వి. నరసింహం, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఆ 10 కోట్లు వైకాపా నొక్కేయాలని చూస్తోంది

విశాలాంధ్ర - పిఠాపురం : అన్ని కో-ఆపరేటివ్ సొసైటీల రైతుల ఇన్సూరెన్స్ బకాయిలు తక్షణమే అందించాలని కోరుతూ మాజీ ఎమ్మెల్యే వర్మ ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు

టిడిపి కార్యాలయం నుండి భారీ బైక్ ర్యాలీ నిర్వహించి స్థానిక చర్చి సెంటర్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వర్మ మాట్లాడుతూ నియోజవర్గంలో అన్ని కో-ఆపరేటివ్‌లో బకాయిలు సుమారుగా 10 కోట్ల రూపాయలు ఉన్నాయని, తక్షణమే ఈ బకాయిలు చెల్లించాలని పిఠాపురం తెలుగుదేశం పార్టీ ఏలేరు రైతాంగం తరుపున డిమాండ్ చేస్తోందన్నారు. అనంతరం కో ఆపరేటివ్ పిఠాపురం బ్యాంక్ మేనేజర్‌కి వినతిపత్రం అందజేశారు.

జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం పదవ స్నాతకోత్సవం

విశాలాంధ్ర - కాకినాడ : జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం పదవ స్నాతకోత్సవ వేడుకలు బుధవారం ఉదయం 10.30 గంటల నుండి అలూమ్ని ఆడిటోరియంలో నిర్వహించనున్నామని ఉపకులపతి డాక్టర్ జీవిఆర్ ప్రసాదరాజు వెల్లడించారు. మంగళవారం యూనివర్సిటీలోని విసి హాల్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్నాతకోత్సవం సందర్భంగా 2022-2023 విద్యా సంవత్సరంలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు డిగ్రీలు ప్రదానం చేస్తారని తెలిపారు. 10వ స్నాతకోత్సవాన్ని పురస్కరించుకుని ప్రదానం చేయనున్న డిగ్రీల వివరాలకు సంబంధించిన సమచారాన్ని తెలియజేశారు. బీటెక్-34,199, బీ-ఫార్మశీ-1477, ఎంటెక్-1689, ఎంబిఏ-1093, ఎంసిఏ-343, ఎం ఫార్మశీ-332, బిబిఏ-21, ఫార్మా-డి-182, మరియు బీ-ఆర్క్-13, మంది విద్యార్థులకు సంబంధిత డిగ్రీలను ప్రదానం చేస్తారన్నారు. అలాగే ఈ స్నాతకోత్సవంలో 64మంది రీసెర్చ్ స్కాలర్స్ పిహెచ్ డిగ్రీలు అందుకోనున్నారన్నారు. అలాగే ఛాన్సలర్ మరియు ఇతర అతిథుల సమక్షంలో ప్రతిభావంతులైన విద్యార్థులకు ఎండోమెంట్ అవార్డులు, 28 బంగారు పతకాలు కూడా అందజేస్తారన్నారు. ఈ స్నాతకోత్సవానికి కులపతి, రాష్ట్ర గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్ అధ్యక్షత వహిస్తారని, మాజీ నేవీ రియర్ అడ్మిరల్ ఎస్ వెంకట శేషాచారి ముఖ్యఅతిథిగా విచ్చేస్తారన్నారు. ప్రత్యేక అతిథిగా రాష్ట్ర విద్యాశాఖా మంత్రి బొత్స సత్యనారాయణ పాల్గొంటారన్నారు. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టిసిఎస్) టెక్నాలజీ, సాఫ్ట్వేర్ & సర్వీసెస్ ప్రెసిడెంట్ వి రాజన్న కి జెఎన్టియుకె తరపున గౌరవ డాక్టరేటు ప్రధానం చేయనున్నట్లు తెలిపారు. బుధవారం జరిగే స్నాతకోత్సవ వేడుకలకు పాలక మండలి సభ్యులు, మాజీ ఉపకులపతులు, అతిథులు, విద్యావేత్తలు, రాష్ట్ర ఉన్నత విద్యామండలి అధికారులు, ఉన్నత విద్యాశాఖాధికారులు, జిల్లా అధికారులు, విద్యావేత్తలు, జెఎన్టియుకె టీచింగ్ & నాన్ టీచింగ్ స్టాఫ్, పిహెచ్ అవార్డు గ్రహీతలు, గోల్డ్ మెడలిస్టు, పూర్వ విద్యార్థులు, తల్లిదండ్రులకు ఆహ్వానం పలుకుతున్నట్లు ఉపకులపతి తెలిపారు. ఈ కార్యక్రమంలో రెక్టార్ ప్రొ కెవి రమణ, రిజిస్ట్రార్ ప్రొ ఎల్ సుమలత, ఓఎస్డి డి. కోటేశ్వరరావు, ఆర్ & డి డైరెక్టర్ ప్రొ వి రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

సత్యం, అహింసా మార్గంలో నడవండి

విశాలాంధ్ర - కాకినాడ : కాకినాడ స్థానిక గాంధీనగర్ అలయన్స్ క్లబ్ అఫ్ స్వాతి హెల్పింగ్ హాండ్స్ వారి ఆధ్వర్యంలో క్లబ్ అధ్యక్షులు అలై కిరణ్ కుమార్ అధ్యక్షతన గాంధీ వర్ధంతి సందర్భంగా గాంధీబొమ్మ సెంటర్‌లో మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ

కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ కమిటీ చైర్మన్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆరోగ్యవిభాగ కార్యనిర్వాహక కార్యదర్శి అలై డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు, విశిష్ట అతిథిగా డిస్ట్రిక్ట్ 106 పూర్వ గవర్నర్ అలై కొవ్వూరి మునిరెడ్డి, గౌరవ అతిథిగా క్లబ్స్ వైస్ గవర్నర్ అలై వసుం శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ చప్పిడి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సత్యం, అహింసా మార్గంలో నడవాలని అన్నారు. జాతిపిత మహాత్మా గాంధీ అహింసా మార్గంలో బ్రిటీష్ వారితో స్వాతంత్ర పోరాటం చేసారని, ప్రస్తుత కాలంలో యువత ఎక్కువగా చెడు అలవాట్లకు బానిసలై ప్రక్కదారి పడుతున్నారని అన్నారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి అలై పెంకే గోవిందరాజు, మెర్లో మెంబర్ అలై సిహెచ్ వరప్రసాద్, జెడ్‌సి అలై దుర్గా సుభద్ర, అలై గణేష్, అలై మణికంఠ అలై నీలపాల శ్రీనివాస్, అలై మద్దా వికాష్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగి పై దాడి చేసిన ఘటనలో కేసు నమోదు

విశాలాంధ్ర - యు కొత్తపల్లి : కొత్తపల్లి తహసీల్దార్ కార్యాలయ సమీపంలో మత్స్యశాఖ సహాయకుడు పరశురాంపై దాడి చేసిన సంఘటన జరిగింది. వైకాపా నాయకుడు రావు చిన్నారావు ఆధ్వర్యంలో వైకాపా కార్యకర్తలు తనపై ఉద్దేశపూర్వకంగా దాడి చేశారని మత్స్య శాఖ సహాయకుడు పరశురాం మంగళవారం కొత్తపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. రొయ్యల చెరువులుకు రాయితీ ఇవ్వలేదని, అక్కసుతో రావు చిన్నారావు దుర్భాషలాడి దౌర్జన్యం చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ సంఘటనపై పిఠాపురం సీఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో విచారణ జరుగుతుంది. ప్రాథమిక విచారణ చేసి కొత్తపల్లి ఎస్సై స్వామి నాయుడు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఉచిత బస్సు హామీ ఇవ్వొద్దు

విశాలాంధ్ర - సామర్లకోట : సామర్లకోటలోని ఆటో కార్మికులు ఉచిత బస్సు హామీ ఇవ్వద్దు ఆటో కార్మికుల పొట్ట కొట్టొద్దు అంటూ స్టేషన్ సెంటర్ వద్ద నుండి ఎమ్మార్వో కార్యాలయం వరకు నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలో అన్ని ఆటో యూనియన్ నాయకులు రింగ్ సెంటర్ వద్దకు చేరుకుని

అక్కడి నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు వెళ్లి తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పట్నంలో ఆటో నాయకులు మాట్లాడుతూ సుమారు ఆటోలు పై ఆధారపడి ఆంధ్ర రాష్ట్రంలో 10 లక్షల మంది బతుకుతున్నారని, పరోక్షంగా మరో రెండు లక్షల మంది బతుకుతున్నారని ఇప్పుడున్న ప్రభుత్వం గానీ ప్రతిపక్ష పార్టీలు గానీ హామీ ఇస్తే ఆటో కార్మికులు ఉపాధి కోల్పోతారని వారు అన్నారు.

ఆటో కార్మికుడు తిరపయ్యకు కార్మికుల సంతాపం

విశాలాంధ్ర - అమలాపురం : అంబేద్కర్ కోనసీమ ఆటో కార్మిక సంక్షేమ సంఘం అమలాపురం వారి జనరల్ బాడీ సమావేశం మంగళవారం ఉదయం 11 గంటలకు స్థానిక బండి వారి పేటలో గల కమ్యూనిటీ హాల్లో ఊటాల వెంకటేష్ అధ్యక్షతన జరిగింది. ముఖ్యంగా ఈ సమావేశంలో తొలుత కలశం యూనిట్ సీనియర్ కామ్రేడ్ పనసా తిరపయ్య ఆకస్మిక మృతికి సంతాప తీర్మానం

ప్రవేశ పెట్టారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి సంఘం ద్వారా తెలియజేస్తూ వారి ఆత్మ శాంతించాలని తీర్మానం ప్రవేశ పెట్టారు. తదుపరి సంఘాన్ని బలోపేతం చేయడానికి తీసుకోవలసిన చర్యలకు రాబోయే ఏప్రిల్ 14 అంబెద్కర్ జయంతి ఘనంగా జరిపించుకునేందుకు తీర్మానం ప్రవేశపెట్టగా సభ్యులందరూ ఏకగ్రీవంగా అంగీకరించారు. ఈ సమావేశంలో సీనియర్ ఆటో నాయకులు కాశీ, కరుణాకర్. చిల్లే సత్యనారాయణ, మొక్క శ్రీను, పుచ్చకాయల సత్తిబాబు, రొక్కాల సత్యనారాయణ, బొంతు సత్తిబాబు, చెల్లూరి రాజేష్, అయితాబత్తుల సురేష్, చెల్లూరి తాతాజీ, ఉలింగి చిన్ని, పండు, ఈతకోట బాలాజీ, పచ్చిమాల రమణ, అయితా బత్తుల సుబ్బారావు మరియు 40 మంది ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

మీ అందరి ఆశీస్సులతో ఎమ్మెల్యేగా మళ్లీ గెలుస్తాను

- డ్వాక్రా మహిళల ఆసరా సభలో ఎమ్మెల్యే శ్రీరంగనాథరాజు

విశాలాంధ్ర-పోడూరు: వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో మీ అందరి ఆశీస్సులతో మళ్లీ ఎమ్మెల్యేగా గెలుపొంది నియోజకవర్గాన్ని అభివృద్ధిలో పాలు పంచుకుంటానని ఆచంట ఎమ్మెల్యే చెరుకూరి శ్రీరంగనాథరాజు అన్నారు. మండలంలోని తూర్పు పాలెం క్యాంపు కార్యాలయం వద్ద మంగళవారం నుండి వచ్చే నెల 8వరకూ నియోజకవర్గం స్థాయిలో జరుపనున్న డ్వాక్రా మహిళలకు మనసారా ఆసరా కార్యక్రమాన్ని మెదటి

రోజున రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ ఆచంట నియోజకవర్గ పరిశీలకురాలు మేడపాటి షర్మిలా రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి డ్వాక్రా మహిళలు పెద్ద ఎత్తున హాజరైయ్యారు.నాలుగు మండలాల నుంచి సుమారు 5 వేల మంది కార్యక్రమానికి పాల్గొన్న డ్వాక్రా మహిళలకు భోజనాలు పెట్టి చీరలు అందించారు. బీసీ కార్పొరేషన్ చైర్మన్ గుబ్బల తమ్మయ్య, పోడూరు జడ్పీటీసీ గుంటూరి పెద్దిరాజు పలు గ్రామాల సర్పంచ్ లు ఎంపీటీసీ లు వైసీపీ మహిళా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఓటర్ లిస్టులపై సమీక్ష

విశాలాంధ్ర - సామర్లకోట : సామర్లకోట మున్సిపల్ కార్యాలయంలో ఓటర్ లిస్టులపై రిటర్నింగ్ అధికారి పెద్దాపురం ఆర్డీవో సీతారామారావుతో సమీక్ష నిర్వహించారు. సామర్లకోట ఎన్నికల అధికారి మున్సిపల్ కమిషనర్ రామారావు మరో ఐదుగురు సూపర్వైజర్లతో కలిసి నిర్వహించిన సమీక్ష కార్యక్రమంలో ఓటర్ లిస్టులో డెత్ ఓటర్ల పైన లిస్టులో ఫోటోలు క్లారిటీ పైన పిడబ్ల్యుడి ఓటర్ పైన పలు సూచనలు సలహాలు సీతారామారావు అధికారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బూతు లెవెల్ అధికారులు పాల్గొన్నారు.